# వేగుచుక్క

పీడిత ప్రజల గొంతుక...

TELUGU DAILY NEWS

www.veguchukkanews.com

నిజామాబాద్ డిసెంబర్ 30 సోమవారం 2024

వెల: రూ.3/- పేజీలు : 4 సంపుటి:02 సంచిక: 163

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD




2లో

## నుమాయిన్ ప్రారంభం వాయిదా..





## రేవంత్ సర్కార్ నెక్ట్స్ టార్గెట్ అదే..

హైదరాబాద్ :తెలంగాణ రాజకీయ పరిణామాలు రోజు రోజుకు మారిపోతున్నాయి. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అన్ని శాఖల్లో అవినీతి జరిగిందని పదే పదే ఆరోపిస్తున్న రేవంత్ రెడ్డి సర్కారు.. ఒక్కొక్కటిగా బయటికి తీస్తూ విచారణకు ఆదేశిస్తోంది. ఇదే క్రమంలో.. ఇప్పుడు హైదరాబాద్‌లో నిర్వహించిన ఫార్ములా ఈ రేసు కేసు నడుస్తుండగా.. ఇందులో ఏ1గా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను ఏసీబీ పేర్కొన్న విషయం తెలిసిందే. ఇదే సమయంలో ఈడీ కూడా రంగంలోకి దిగి కేటీఆర్‌కు నోటీసులు కూడా జారీ చేసింది. ఈ క్రమంలోనే.. మరో కేసు కూడా తెరపైకి రావటం ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. దీంతో.. రేవంత్ రెడ్డి సర్కార్ నెక్ట్స్ టార్గెట్ అదేనా అన్న చర్చ సాగుతుండగా.. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

# దక్షిణ కొరియాలో ఘోర విమాన ప్రమాదం

దక్షిణ కొరియాలో ఘోర విమాన ప్రమాదం జరిగింది. ముయాన్ ఎయిర్‌పోర్టు రన్‌వేపై గోడను విమానం అదుపు తప్పి ఢీకొట్టింది.దక్షిణ కొరియాలో ఘోర విమాన ప్రమాదం జరిగింది. ముయాన్ ఎయిర్‌పోర్టు రన్‌వేపై ల్యాండింగ్ సమయంలో విమానం (7%ఎ%2216) అదుపు తప్పి రక్షణగోడను ఢీకొట్టింది. దీంతో భారీగా మంటలు చెలరేగి విమానం పేలిపోయింది. ఇప్పటి వరకు 179 మంది మృతిచెందినట్లు అక్కడి అధికారులు తెలిపారు. ఘటనాస్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.ప్రవ ాదం జరిగిన సమయంలో విమానంలో 181 మంది ఉన్నారు. వీరిలో 175 మంది ప్రయాణికులు, ఆరుగురు సిబ్బంది. బ్యాంకాక్ నుంచి ముయాన్‌కు వస్తుండగా ఈ దుర్ఘటన చోటుచేసుకుంది.





# రైతు భరోసా సొమ్ము ఇచ్చి తీరుతాం

> ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు రైతుభరోసా సొమ్మును రైతులకు ఇచ్చి తీరుతామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఈ ఏడాది రాష్ట్ర బడ్జెట్లో వ్యవసాయం, దాని అనుబంధ రంగాలకు రూ.72,659 కోట్లు కేటాయించినట్లు ఆయన తెలిపారు.

హైదరాబాద్:ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు రైతుభరోసా సొమ్మును రైతులకు ఇచ్చి తీరుతామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఈ ఏడాది రాష్ట్ర బడ్జెట్లో వ్యవసాయం, దాని అనుబంధ రంగాలకు రూ.72,659 కోట్లు కేటాయించినట్లు ఆయన తెలిపారు. ఆదివారం సచివాలయంలో రైతు భరోసా మంత్రివర్గ ఉపసంఘం ఛైర్మన్ భట్టి విక్రమార్క అధ్యక్షతన మంత్రులు, కమిటీ సభ్యులైన తుమ్మల నాగేశ్వరరావు, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలు అధికారులతో సమావేశమై చర్చించారు. ప్రస్తుత యాసంగి సీజన్లో రైతు భరోసాకు అర్హులను గుర్తించడానికి ఖరారు చేయాల్సిన విధి విధానాలపై రెండు గంటల పాటు మంత్రులు కసరత్తు చేశారు. గతంలో రైతుబంధు పథకం అమలైన తీరు, రాష్ట్రవ్యాప్తంగా పర్యటించినప్పుడు రైతులు వ్యక్తం చేసిన అభిప్రాయాలు, అధికారులు సేకరించిన సమాచారంపై మంత్రులు చర్చించారు.త్వరలో విధివిధానాలు విడుదల చేయాలని ఉపసంఘం నిర్ణయించినట్లు భట్టి విక్రమార్క తెలిపారు. కాంగ్రెస్ అధికారం చేపట్టిన తొలి ఏడాదిలోనే 2023-24 యాసంగి పంటకు పెట్టుబడి సాయంగా గత జనవరిలో రైతు భరోసా కింద 1,57,51,000 ఎకరాలకు రూ.7,625 కోట్లను రైతుల

ఖాతాల్లో జమ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. పంటల బీమా పథకానికి, రైతు జీవితబీమా పథకానికి ప్రీమియం మొత్తాన్ని రైతుల పక్షాన రాష్ట్ర ప్రభుత్వమే చెల్లిస్తుందని తెలిపారు. 2024-25లో రాష్ట్రంలో లక్ష ఎకరాల ఆయిల్‌పాం పంట సాగును చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుని సాయం కింద రూ.133.50 కోట్లు విడుదల చేసినట్టు భట్టి విక్రమార్క వివరించారు.



# కన్హా శాంతివనం రాష్ట్రానికి గర్వకారణం

హైదరాబాద్ కన్హా శాంతివనం రాష్ట్రానికి గర్వకారణమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ ప్రదేశం నుంచి అడవుల పెంపకం, పర్యావరణ సుస్థిరత, విద్య తదితర అంశాలపై ప్రపంచ దేశాలు నేర్చుకోవాలని పేర్కొన్నారు. 'హార్ట్‌ఫుల్‌నెస్' గ్లోబల్‌గైడ్ కమలేశ్ డి పటేల్ (దాజీ) మార్గదర్శకత్వంలో పర్యావరణ వ్యవస్థను నిర్మించడంలో ఇది ప్రపంచానికి ప్రమాణాలు చూపిందని అన్నారు. శ్రీరామచంద్ర మిషన్‌ను ఆయన ఉన్నత శిఖరాలకు చేర్చి ఎంతోమంది జీవితాలను మెరుగుపరిచారని కొనియాడారు. ఓదార్పు, ఆధ్యాత్మిక జ్ఞానం కోరుకునే వారికి ఈ ప్రదేశం ఆశాదీపంలా నిలుస్తుందన్నారు. మానసిక ఆరోగ్యం, పర్యావరణంపై హార్ట్‌ఫుల్‌నెస్ సంస్థ ఇంత అంకితభావంతోదృష్టిసారించడం అభినందనీయమన్నారు. రంగారెడ్డి జిల్లా నందిగామ మండలంలోని కన్హా శాంతివనాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదివారం సందర్శించారు. శాంతివనం ఆవరణలోని ట్రీ కన్జర్వేషన్ సెంటర్, వివిధ రకాల వంగడాల అభివృద్ధి, మొక్కల పెంపకానికి సంబంధించిన విధానాలను నిర్వాహకులు సీఎంకు వివరించారు. అనంతరం ప్రత్యేకమైన వర్షారణ్యం, టిష్యూ కల్చర్ ల్యాబ్‌ని ఆయన సందర్శించారు. శాంతివనం ఆవరణలో మొక్క నాటారు. ఈ సందర్భంగా పర్యావరణ సుస్థిరత, అడవుల పెంపకం, మహిళా సాధికారత, విద్యారంగాల్లో హార్ట్‌ఫుల్‌నెస్ చేస్తున్న పనుల గురించి దాజీతో మాట్లాడారు. ప్రజా సంక్షేమం కోసం చేపట్టే కార్యక్రమాలను జనం ఏ విధంగా సద్వినియోగం చేసుకోవాలనే అంశంపై ఇరువురు చర్చించారు. శాంతివనంలో విద్యార్థులకు నేర్పించే సాఫ్ట్ స్కిల్స్‌కు సంబంధించిన వివరాలను ముఖ్యమంత్రి తెలుసుకున్నారు. కళ్లకు గంతలు కట్టుకుని రంగులు గుర్తించడం, పదాలు చదవడం వంటి నైపుణ్యాలు అక్కడి విద్యార్థులు ప్రదర్శించడాన్ని సీఎం అభినందించారు. ఆయా నైపుణ్యాలు ప్రభుత్వ పాఠశాలల్లోనూ అందించేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరముందని అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం ఉరుకుల పరుగుల జీవనంలో మైండ్‌ఫుల్‌నెస్ ప్రాముఖ్యాన్ని నొక్కిచెప్పిన ముఖ్యమంత్రి..

కాసేపు ధ్యాన సెషన్లో పాల్గొన్నారు. ఆరోగ్యకరమైన, సమతుల జీవనం కోసం రాష్ట్ర ప్రజలు ఇలాంటి పద్ధతుల్ని

అవలంబించాలని కోరారు. కార్యక్రమంలో షాద్‌నగర్, చేవెళ్ల, ఎమ్మెల్యేలు వీర్లపల్లి శంకర్, కాలె యాదయ్య, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి, ఏపీ ఆర్థిక శాఖ కార్యదర్శి రోనాల్డ్‌రాస్ తదితరులు పాల్గొన్నారు.

## సర్కారు వైఫల్యంతోనే మహిళలపై అఘాయిత్యాల పెరుగుదల



హైదరాబాద్: రాష్ట్రంలో మహిళలు, బాలికలపై అఘాయిత్యాలు పెరగడం తీవ్ర ఆందోళన కలిగిస్తోందని, ప్రభుత్వ వైఫల్యానికి ఇదే నిదర్శనమని మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. ప్రభుత్వం విడుదల చేసిన 'నేర వార్షిక నివేదిక'పై ఆయన ఆదివారం ఒక ప్రకటనలో స్పందించారు. "గత సంవత్సరంతో పోలిస్తే రాష్ట్రంలో నేరాల రేటు, అత్యాచార కేసులు గణనీయంగా పెరిగాయి. మహిళల కిడ్నాప్ కేసుల్లో 82% మంది మైనర్‌లే బాధితులు కావడం సిగ్గుచేటు. కాంగ్రెస్ పాలనలో మహిళలకు భద్రత లేదని స్పష్టమవుతోంది. రాష్ట్రంలో 163కి పైగా ప్రధాన కేసులు ఇప్పటికీ పరిష్కారం కాకపోవడం ఆందోళన కలిగించే అంశం.రాష్ట్రంలో నేరాల గుర్తింపు రేటులో బిహార్ లాంటి రాష్ట్రాలతో పోటీపడే పరిస్థితి ఏర్పడింది. హోంశాఖను కూడా నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి

# 43.33 శాతం పెరిగిన సైబర్‌నేరాలు

**చోరీల నుంచి హత్యల దాకా పైపైకి..! రాష్ట్రంలో ఈ ఏడాది చోరీలు.. హత్యలు.. అత్యాచారాలు.. మోసాలు.. సైబర్‌నేరాలు.. ఇలా గుర్తించదగిన నేరాలు (కాగ్నిజబుల్ అఫెన్సెస్) అన్నీ పెరిగాయి. రోడ్డు ప్రమాదాలతోపాటు.. ప్రమాద మరణాల్లోనూ పెరుగుదల నమోదైంది. అత్యాచారాలు.. ఎస్సీ, ఎస్టీ కేసుల్లోనూ పెరుగుదల 2024 నేర గణాంకాల్ని వెల్లడించిన డీజీపీ డా.జితేందర్**



నేర గణాంకాల నివేదిక విడుదల చేస్తున్న డీజీపీ డా.జితేందర్. చిత్రంలో పోలీసు ఉన్నతాధికారులు విక్రమ్‌సింగ్‌మాన్, సంజయ్‌కుమార్‌జైన్, శిఖాగోయెల్, అభిలాషబిస్త్, శివధర్‌రెడ్డి, సందీప్‌శాండిల్య, మహేశ్‌భగవత్, సుధీర్‌బాబు, సత్యనారాయణ

హైదరాబాద్: రాష్ట్రంలో ఈ ఏడాది చోరీలు.. హత్యలు.. అత్యాచారాలు.. మోసాలు.. సైబర్‌నేరాలు.. ఇలా గుర్తించదగిన నేరాలు (కాగ్నిజబుల్ అఫెన్సెస్) అన్నీ పెరిగాయి. రోడ్డు ప్రమాదాలతోపాటు.. ప్రమాద మరణాల్లోనూ పెరుగుదల నమోదైంది. గత ఏడాదితో పోల్చితే గుర్తించదగిన నేరాల్లో ఈసారి ఏకంగా 22.5 శాతం పెరుగుదల నమోదైంది. గత ఏడాది జనవరి నుంచి నవంబరు వరకు ఈ తరహా నేరాలు 1,38,312 నమోదైతే.. ఈసారి ఇదే కాలానికి 1,69,477 నమోదయ్యాయి. మొత్తంగా అన్ని నేరాలు కలిపి ఈ ఏడాది నవంబరు నాటికి 2,34,158 కేసులు నమోదు కాగా.. గత ఏడాది ఇదే కాలానికి వీటి సంఖ్య 2,13,121. గత ఏడాదికంటే ఇది 9.87 శాతం అధికం. 2024 నేర గణాంకాల వార్షిక నివేదికను డీజీపీ డా.జితేందర్ ఆదివారం హైదరాబాద్‌లో విడుదల చేశారు.

గత ఏడాది కన్నా తగ్గిన శిక్షలు

గత ఏడాది నమోదైన 57,561 కేసులతోపాటు ఈసారి నమోదైన 1,69,477 కేసుల్లో.. 1,55,639 (68.55 శాతం) కేసుల దర్యాప్తు ముగించారు. గత ఏడాది 39,371 కేసుల్లో (36.85 శాతం) శిక్షలు ఖరారు కాగా.. ఈసారి 28,477 కేసుల్లో (35.63 శాతం) మాత్రమే ఖరారయ్యాయి.

తెలంగాణ యాంటీ నార్కొటిక్స్ బ్యూరో(టీజీఏఎన్‌బీ) ద్వారా ఈ ఏడాది 1,924 మాదకద్రవ్యాల కేసులు నమోదు చేసి 4,682 మంది నిందితుల్ని అరెస్ట్ చేశారు. రూ.142.95 కోట్ల విలువైన మాదకద్రవ్యాల్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ ఏడాది కుటుంబ కలహాలతోనే అత్యధికంగా 229 హత్యలు నమోదయ్యాయి. వివాహేతర సంబంధ హత్యలు102, భూ, ఆస్తి తగాదాలతో 82, చిన్నపాటి గొడవలతో 82, ఆర్థిక వివాదాలతో 53 హత్యలు జరిగాయి. గత ఏడాది మహిళలపై నేరాలు 19,013 నమోదు కాగా.. ఈ ఏడాది 19,922 నమోదయ్యాయి. వీటిలో సగం వరకు వరకట్న వేధింపులవే. అత్యాచారం కేసుల నిందితుల్లో 99.2 శాతం మంది.. బాధితురాళ్లకు తెలిసిన వారేనని తేలింది. మొత్తం 2,945 కేసుల్లో 2,922 మంది ఇలాంటివారే.

మైనర్ల అదృశ్యం కేసుల్లో 82 శాతం

మిగతా 2లో



## 43.33 శాతం పెరిగిన సైబర్‌నేరాలు

మందిని తిరిగి గుర్తించారు.

సొమ్ము అప్పగింతలో రికార్డు

గత ఏడాది 17,571గా నమోదైన సైబర్ నేరాలు ఈసారి 43.33 శాతం పెరిగి.. 25,184 నమోదయ్యాయి. గత ఏడాది కేవలం రూ.8 కోట్లను మాత్రమే బాధితులకు తిరిగి ఇప్పించగా ఈసారి ఏకంగా రూ.180 కోట్లు ఇప్పించి తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో(టీజీసీఎస్‌బీ) రికార్డు సృష్టించింది.

డిజిటల్ ఎఫ్ఐఆర్‌లలో దేశంలోనే ప్రథమస్థానం

కొత్త చట్టాలు అమల్లోకి వచ్చిన అనంతరం జులై 1 నుంచి నవంబరు చివరి నాటికి 85,190 కేసులు, 1,313 జీరో ఎఫ్ఐఆర్‌లను నమోదు చేశారు. ఈ క్రమంలో డిజిటల్ సంతకాలతో ఎఫ్ఐఆర్‌లు జారీ చేయడంలో తెలంగాణ దేశంలోనే మొదటిస్థానంలో నిలిచింది.

బాధితులు పోగొట్టుకున్న వాటిలో సీఈఐఆర్ పోర్టల్ సహకారంతో 75,425 ఫోన్లను గుర్తించగలిగారు. 38,231 ఫోన్లను బాధితులకు తిరిగి ఇప్పించి దేశంలో రెండోస్థానంలో నిలిచారు.

## సర్కారు వైఫల్యంతోనే మహిళలపై అఘాయిత్యాల పెరుగుదల: హరీశ్‌రావు




రేవంత్‌రెడ్డి పాలనా వైఫల్యం వల్ల తెలంగాణ పోలీసులకు ఉన్న మంచి నైపుణ్యాన్ని కోల్పోతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసుశాఖను తన రాజకీయ కక్ష సాధింపులకు కాకుండా.. ప్రజల భద్రత కోసం వినియోగించాలి" అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

పోలీసు మిత్రులారా.. ఆత్మహత్యలు పరిష్కారం కాదు

ప్రజల ప్రాణాలు కాపాడాల్సిన పోలీసులే ఆత్మహత్యలకు పాల్పడడం ఆందోళన కలిగిస్తోందని హరీశ్‌రావు మరో ప్రకటనలో పేర్కొన్నారు. "ములుగు జిల్లాలో ఎస్సై, కామారెడ్డిలో ఎస్సై, కానిస్టేబుల్, ఉమ్మడి మెదక్ జిల్లాలో ఇద్దరు హెడ్‌కానిస్టేబుళ్లు స్వల్పకాలంలో బలవన్మరణాలకు పాల్పడ్డారు. పని ఒత్తిళ్లు, పెండింగ్ హామీలను తీర్చడంలో ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి పోలీసులపై తీవ్ర ప్రభావం చూపిస్తోంది. సమస్యలేవైనా ఆత్మహత్యలు పరిష్కారం కాదని పోలీసు మిత్రులకు విజ్ఞప్తి చేస్తున్నా" అని హరీశ్‌రావు కోరారు.

# తెలంగాణకు కేంద్ర ప్రభుత్వ కానుక.

హైదరాబాద్ :తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం రీజినల్ రింగు రోడ్డును కానుకగా ఇస్తోందంటూ కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కీలక ప్రకటన చేశారు. కరీంనగర్ జిల్లాలో పర్యటించిన బండి సంజయ్.. పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే పెద్ద మోసం అంటూ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. మన్మోహన్ సింగ్‌ను కాంగ్రెస్ పార్టీనే అంటూ సంచలన ఆరోపణలు చేశారు.

తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న కానుకే రీజినల్ రింగు రోడ్డు అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రకటించారు. ఆర్‌ఆర్‌ఆర్ నిర్మాణానికి టెండర్ల ప్రక్రియ మొదలైందని చెప్పుకొచ్చారు. ఆర్‌ఆర్‌ఆర్ ప్రాజెక్టనేది తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న కానుక అని తెలిపారు. కరీంనగర్‌లో పర్యటించిన బండి సంజయ్.. పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన



బండి సంజయ్.. కీలక వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే పెద్ద మోసమంటూ బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కరీంనగర్, సిరిసిల్లలో ధీన్ ధయాల్ ఉపాధ్యాయ పథకం ద్వారా 800 మందికి 90 రోజులు ఉచిత శిక్షణ, ఉచిత భోజన సదుపాయం కల్పించామని తెలిపారు. అందులో 50 మందికి ఉద్యోగాలు కూడా వచ్చాయని పేర్కొన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వం 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని మోసం చేసిందన్న బండి సంజయ్.. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం 25000 ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇచ్చి 50000 ఉద్యోగాలు ఇచ్చామంటూ ప్రజలను బురిడీ కొట్టిస్తోందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ గొప్పలు చెబుతూ టైం పాస్ చేస్తుందని బండి సంజయ్ మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ యూత్ డిక్లరేషన్ మీద శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

తెలంగాణలో రూ.7000 కోట్ల ఫీజు రియంబర్స్‌మెంట్ బకాయిలు ఉన్నాయని బండి సంజయ్ తెలిపారు. ప్రభుత్వం, యాజమాన్యాల మధ్య విద్యార్థులు నలిగిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సంక్రాంతిలోపు ఫీజు రియంబర్స్‌మెంట్ చేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతామని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని బండి సంజయ్ హెచ్చరించారు. విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదని నిలదీశారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ ప్రకటించిన యూత్ డిక్లరేషన్ హామీ ఏమైందని ప్రశ్నించారు. ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో రేవంత్ రెడ్డి సర్కార్ ఘోరంగా విఫలమైందని బండి సంజయ్ విమర్శించారు.

మన్మోహన్ సింగ్‌ని బీజేపీ ప్రభుత్వం అవమానించిందంటూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించిన బండి సంజయ్.. కీలక వ్యాఖ్యలు చేశారు. మన్మోహన్ సింగ్‌ను సొంత పార్టీ అయిన కాంగ్రెస్సే అవమానించిందని ఆరోపించారు. తెలంగాణ

ఏర్పాటు సమయంలో మన్మోహన్ సింగ్ ప్రధాని అని గుర్తు చేసిన బండి సంజయ్.. ఆయనను కేవలం రబ్బర్ స్టాంప్ చేశారని ఆరోపించారు. మన్మోహన్ సింగ్ ప్రధాని అయినా షాడో పీఎంగా ఉండి మొత్తం సోనియా గాంధీనే కథ నడిపించారని కీలక వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీ.. మన్మోహన్ సింగ్, పీవీ నరసింహారావు, ప్రణవ్ ముఖర్జీ ఇలా చాలా మందిని అవమానించిందని తెలిపారు. మన్మోహన్ సింగ్‌కి బీజేపీ ప్రభుత్వం తగిన గౌరవం ఇచ్చిందని తెలిపారు.

# హైదరాబాదీలకు అలర్ట్.. నుమాయిన్ ప్రారంభం వాయిదా..

హైదరాబాద్: వాసులకు అలర్ట్. ఏటా జనవరి ఒకటో తారీఖున నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో ప్రారంభమయ్యే నుమాయిష్ కోసం ఎంతగానో ఎదురుచూసే నగరవాసులకు చిన్న బ్యాడ్ న్యూస్. ప్రతి సంవత్సరం జనవరి 1న ప్రారంభమయ్యే ఈ ఎగ్జిబిషన్ ఈసారి మాత్రం రెండు రోజులు ఆలస్యంగా ప్రారంభం కాబోతుంది. అందుకు కారణం.. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం సందర్భంగా ఏడు రోజులు సంతాప దినాలుగా ప్రకటించటమే.

హైదరాబాద్‌లో ప్రతి ఏటా నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో నిర్వహించే అతిపెద్ద ఎగ్జిబిషన్ నుమాయిష్. దేశంలోని అన్ని ప్రాంతాల వ్యాపారులు తమ ప్రాంతానికి చెందిన అద్భుతమైన



కళాఖండాలను ఈ ఎగ్జిబిషన్‌కు తీసుకురానున్నారు. ఈ ఎగ్జిబిషన్ సందర్శించేందుకు కేవలం నగర వాసులు మాత్రమే కాదు.. రాష్ట్రంలోని జిల్లాలు, ఇతర రాష్ట్రాల నుంచి కూడా ప్రజలు పెద్ద ఎత్తున వస్తుంటారు. అయితే.. ఏటా నుమాయిష్ ఎగ్జిబిషన్ జనవరి 1వ తేదీన ప్రారంభమై 46 రోజుల పాటు కొనసాగుతుంది. అంటే.. ఫిబ్రవరి 15 వరకు సందర్శకులకు అందుబాటులో ఉంటుంది. కానీ.. ఈసారి మాత్రం నుమాయిష్ ప్రారంభం వాయిదా పడింది.

హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో జరగాల్సిన అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శన (నుమాయిష్) జనవరి 1న ప్రారంభం కావాల్సి ఉండగా.. మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణంతో వారం రోజులు సంతాప దినాలుగా ప్రకటించటంతో ఎగ్జిబిషన్‌ను వాయిదా వేశారు. అయితే.. ఈ కార్యక్రమాన్ని రెండు రోజులు ఆలస్యంగా అంటే.. జనవరి 3వ తేదీన ప్రారంభించనున్నట్టు నిర్వాహకులు

తెలిపారు. జనవరి 3 నుంచి ఫిబ్రవరి 15 వరకు నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో నుమాయిష్ యథావిధిగా నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు. 84వ అల్ ఇండియా

ఎగ్జిబిషన్ సొసైటీ.. నుమాయిష్ కోసం అన్ని ఏర్పాట్లను ఇప్పటికే పూర్తి చేశారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డితో పాటు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఈ నుమాయిన్ ఎగ్జిబిషన్‌ను ప్రారంభించనున్నట్టు తెలుస్తోంది.

## చదువులకు నిలయాలు

# "శిశు మందిరాలు".






**వేగుచుక్క న్యూస్, ఆర్మూర్, డిసెంబర్ 29:**

చదువులకు నిలయాలు శిశు మందిరాలు అని నిజమాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్య నారాయణ గుప్త అన్నారు. ఆర్మూర్ లోని సరస్వతి శిశుమందిరం 43వ వార్షికోత్సం సందర్భంగా ఆదివారం ఏర్పాటు చేసిన శిశుమందిరం పూర్వ విద్యార్థుల మహా సమ్మేళనం కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే దన్ పాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు, సరస్వతి శిశు మందిరం అంటే సాక్షాత్తు సరస్వతి అమ్మవారే కొలువై ఉన్న ప్రదేశాలు అని, విద్యతో పాటు సకల కలలకు పెట్టింది పేరు అని అన్నారు. భావి భారత పౌరులకు చదువులమ్మ తల్లి ఒడిలో విద్యతో పాటు మన దేశ సంస్కృతి, సంప్రదాయాలను భోదించే ఏకైక పాఠశాలలు శిశు మందిరాలన్నారు.విద్యార్థులను కేవలం చదువుకు మాత్రమే పరిమితం చేయకుండా సమాజంలో మనుగడ సాధించేందుకు అవసరమైన జ్ఞానాన్ని, విజ్ఞానాన్ని భోదిస్తూ విలువలతో కూడిన విద్యను అందిస్తూ జాతి వికాసంలో జాతీయ పునర్నిర్మానము వైపు అడుగులు వేస్తున్న ఏకైక విద్యసంస్థలు శిశు మందిరాలు అని ప్రశంసించారు. శిశు మందిరాలు ఏర్పడి అర్ధ శతబ్దం (50ఏళ్ళు ) అవుతున్న విద్యలో



**జ్ఞానాన్ని, విజ్ఞానాన్ని భోదిస్తూ విలువలతో కూడిన విద్యను అందిస్తుంది.**

**అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్య నారాయణ వెల్లడి.**

**ఘనంగా శిశు మందిరం పూర్వవిద్యార్థుల మహా సమ్మేళనం.**

కాని విలువల్లో కాని ఎటువంటి మార్పు లేదని, మొక్కగా ప్రారంభం అయి నేడు మహా వృక్షంల ఎదిగి ఎందరో విద్యార్థులను ఉన్నత స్థానాలలో నిలబెట్టి వారిని జాతీయ పునరనిర్మాణంలో భాగస్వాములను చేయడం నిజంగా గర్వించదగ్గ విషయం అన్నారు.విద్యార్థి దశ నుండే విద్యార్థులకు విద్యతో పాటు శారీరక మానసిక ఉల్లాసం కోసం ఆటలు, వ్యాయామం, యోగ, సంగీతం కళాత్మక, నైతిక ఆధ్యాత్మిక సంస్కృతిని అందించడం జాతికి గర్వకారణం అన్నారు. క్రమ శిక్షణకు మారుపేరుగా శిశు మందిరం విద్యార్థులు నేడు సమాజంలో ఉన్నత స్థానాలలో ఐఏఎస్, ఐపీఎస్, బిజినెస్ మ్యాన్ లుగా, రాజకీయ నాయకులుగా ఎందరినో ఉన్నత స్థానాలలో నిలబెట్టి, వారు ఎక్కడ ఉన్న, ఏ స్థానంలో ఉన్న ఈ దేశం కోసం ధర్మం కోసం జాతీయ పునర్నిర్మానము కోసం వారిని కంకణ బద్దులుగా చేసిన ఘనత శిశుమందిరాలదే అన్నారు. శిశు మందిరాలలో విద్యను అభ్యసించడం అదృష్టంగా భావించి విద్యార్థులు సమయాన్ని వృధా చేయకుండా, ఉన్నత లక్ష్యం సాధించే దిశగా లక్ష్యం చేరే వరకు విశ్రామించకుండా ఉన్నత శిఖరాలను అవరోధించి ఈ దేశ పునర్నిర్మానము లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

## సిపిఎం రాష్ట్ర నాల్గవ మహాసభల

# కరపత్రం విడుదల.




**వేగుచుక్క న్యూస్, నిజమాబాద్, డిసెంబర్ 29:**

సిపిఎం పార్టీ తెలంగాణ రాష్ట్ర నాల్గవ మహాసభలు జనవరి 25 నుండి 28 వరకు సంగారెడ్డి పట్టణంలో జరుగనున్న నేపథ్యంలో మహాసభలు జయప్రదం చేయాలని పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం నగరంలో మహాసభల కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి రమేష్ బాబు మాట్లాడుతూ, గత మూడు సంవత్సరాల కాలంలో ప్రజా సమస్యలపై జరిగిన ఉద్యమాలను సమీక్షించుకోవడంతోపాటు భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణను రాష్ట్ర మహాసభలు నిర్ణయించటం జరుగుతుందని తెలిపారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరించిన వ్యతిరేక విధానాలపైన, ప్రధానంగా నిరుద్యోగ సమస్య పరిష్కారంలో మరియు రైతాంగ వ్యవసాయ చట్టాల మార్పుకు నిరసనగా, అదేవిధంగా కార్మిక చట్టాలలో తెచ్చిన మార్పులను నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా అనేక ఉద్యమాలు నిర్వహించటం జరిగిందని, మతోన్మాద చర్యలను నిరసిస్తూ మహిళలపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా, వ్యవసాయ కూలీలకు ఉపాధి అవకాశాలం పెంపుదల కొరకు ఉద్యమాలు చేయడం జరిగిందని అన్నారు. కానీ ఇంకా అనేక సమస్యలు అపరిష్కృతంగా ఉన్నాయని బిజెపి అనుసరించే ప్రజా సమస్యల పైన, లౌకిక ప్రజాస్వామ్య పరిరక్షణ కొరకు రాజ్యాంగ హక్కుల కొరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన అ హామీల అమలు కొరకు ఈ మహాసభలో చర్చించుకుని ఉద్యమ కార్యాచరణను రూపొందించుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. మహాసభల ప్రారంభ సందర్భంగా 25న సంగారెడ్డి పట్టణంలో భారీ బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని, బహిరంగ సభకు జిల్లా ప్రజానికం పెద్ద ఎత్తున జయప్రదం చేయాలని కోరారు. ఈ మహాసభలకు సిపిఎం పార్టీ అఖిలభారత నాయకులు ప్రకాష్ కారత్ తో పాటు బీవీ రాఘవులు, ఇతర కేంద్ర నాయకులు రాష్ట్ర నాయకులు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు ఎం గంగాధరప్ప, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పెద్ది వెంకట్ రాములు, నూర్జహాన్, ఐద్వా నాయకులు సుజాత తదితరులు పాల్గొన్నారు.

వేగుచుక్క

## పట్వారి తులసి కుమార్ కు జాతీయ స్థాయి అవార్డు.



- సామాజిక సేవలకు గుర్తింపుగా "పుడమిరత్న" పురస్కారం.

**వేగుచుక్క న్యూస్, ఆర్మూర్, డిసెంబర్ 29:**



సామాజిక సేవకుడు పట్వారి తులసి కుమార్ కు పుడమిరత్న జాతీయ స్థాయి అవార్డు లభించింది. ఆదివారం ఖమ్మం జిల్లాలో నిర్వహించిన పుడమిరత్న జాతీయ స్థాయి విశిష్ట సేవా పురస్కారాలు 2024 కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ కు చెందిన సామాజిక సేవకుడు పట్వారి తులసి కుమార్ ను, పద్మశ్రీ వనజీవి రామయ్య చేతుల మీదుగా ఆదివారం జాతీయ స్థాయి పురస్కారం మెమోంటో, ప్రశంస పత్రాన్ని అందించారు.

ఆర్మూర్ ప్రాంతంలో గత 18 ఏళ్లుగా వివిధ రంగాల్లో పట్వారి తులసి కుమార్ చేస్తున్న సామాజిక సేవ కార్యక్రమాలు గుర్తించి అవార్డు లభించింది. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల నుండి 60 మంది సామాజిక సేవలు చేస్తున్న వారిని గుర్తించి ఖమ్మం జిల్లాలో జాతీయ పురస్కార దినోత్సవాలు నిర్వహించి, అవార్డులు అందించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు మాట్లాడుతూ, పట్వారి తులసి సేవలు దేశానికి ఆ దర్శమని యువతరం వీరిని ఆదర్శంగా తీసుకోవాలని ప్రత్యేకంగా శు భాకాంక్షలు తెలిపారు. పట్వార్ తులసి నూట్లాడుతూ తాను చేస్తున్న ఈసేవలకు గాను జాతీయ స్థాయిలో అవార్డు రావడం చాలా ఆనంద ంగా గర్వకారణంగా ఉందని అన్నారు.

## డ్రెస్ కోడ్ లేదని ఊడిన యువతి జాబ్..

డ్రెస్ కోడ్ పాటించకపోవడం ఆ యువతి ఉద్యోగానికే ఎసరు తెచ్చింది. స్పోర్ట్ షూ వేసుకెళ్లినందుకు గాను ఆ యువతిని ఆ కంపెనీ ఉద్యోగం నుంచి తొలగించింది. అయితే అందరిలా ఆ యువతి ఆ ఉద్యోగం వదిలేసి.. మరో జాబ్ చూసుకోలేదు. తనను ఉద్యోగం నుంచి అన్యాయంగా తొలగించారని.. న్యాయపోరాటం చేసింది. చివరికి అందులో విజయం సాధించడంతో.. ఆ కంపెనీకి షాక్ తగిలింది. ఆ యువతికి పరిహారం కింద రూ.32 లక్షలు చెల్లించాలని ఉద్యోగ ట్రిబ్యునల్ ఆదేశాలు జారీ చేసింది.

ప్రైవేటు ఉద్యోగాలు అంటే ఎప్పుడు ఉంటాయో ఎప్పుడు పోతాయో తెలియదు. మనకు నచ్చకపోయినా, కంపెనీకి నచ్చకపోయినా.. ఉద్యోగం పోయేది మనదే. ఇది అందరు ప్రైవేటు ఉద్యోగులకు తెలిసిందే. అయితే కొన్ని కంపెనీల్లో ఉండే రూల్స్ అండ్ కండీషన్స్ చాలా కఠినంగా ఉంటాయి. వాటిని తప్పనిసరిగా పాటించాల్సి ఉంటుంది. అలా కాదని ఎవరైనా గీత దాటితే మాత్రం వేటు తప్పదు. ఇక ఒక యువతికి మాత్రం ఊహించని అనుభవం ఎదురైంది. ఉద్యోగంలో చేరిన కొత్తలోనే ఆ యువతి నిబంధనలు పాటించడం లేదంటూ సదరు కంపెనీ ఆమె ఉద్యోగాన్ని ఊడగొట్టింది. దీంతో షాక్ అయిన ఆ యువతి.. ఉద్యోగ ట్రిబ్యునల్‌ను ఆశ్రయించగా.. ఆమెకు అక్కడ న్యాయం దొరికింది. ఆమెను ఉద్యోగం నుంచి అకారణంగా తీసేశారని గుర్తించిన ఉద్యోగ ట్రిబ్యునల్ ఆ యువతికి పరిహారం అందించాలని కంపెనీని ఆదేశించింది.

లండన్‌లో జరిగిన ఈ సంఘటన ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఆఫీస్‌లో డ్రెస్ కోడ్ పాటించలేదని ఓ మహిళను ఉద్యోగం నుంచి తొలగించిన ఘటనలో ఓ కంపెనీకే పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. ఉద్యోగం నుంచి ఆమెను అవసరంగా తొలగించాలని గుర్తించిన ఉద్యోగ ట్రిబ్యునల్.. ఆమెకు పరిహారంగా 30 వేల పౌండ్లు అంటే మన భారత కరెన్సీలో ఏకంగా రూ.32.20 లక్షలు చెల్లించాలని ఆదేశించింది. ఎలిజబెత్ బెనాస్సీ అనే 18 ఏళ్ల యువతి 2022లో లండన్‌లోని మ్యాక్సిమస్ యూకే సర్వీసెస్‌లో ఒక ఉద్యోగానికి ఎంపికైంది.

అయితే ఆమె ఉద్యోగంలో చేరిన కొన్ని రోజులకే ఆమె డ్రెస్ కోడ్ పాటించకుండా.. ఆఫీస్‌కు స్పోర్ట్స్ షూ వేసుకు వచ్చిందని గుర్తించిన యాజమాన్యం.. ఆమెను ఉద్యోగం నుంచి తొలగించింది. దీంతో ఆమె ఉద్యోగ ట్రిబ్యునల్‌కు వెళ్లి తన గోడును వెళ్లబోసుకుంది.



# రాజకీయంగా ఎదుర్కోలేకనే అక్రమ కేసులు.



**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, డిసెంబర్ 29:**

తమ పార్టీ అధినేత కేసీఆర్ ను రాజకీయంగా ఎదుర్కోలేకనే తనపై, కేటీఆర్ పై కాంగ్రెస్, బీజేపీ పార్టీలు కలిసి అక్రమ కేసులు పెడుతున్నాయని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. ఎన్ని కేసులు పెట్టినా, ఎన్ని నిర్భందాలకు పాల్పడినా భయపడే ప్రసక్తే లేదని, "మాది భయపడే రక్తం కాదు.. భయపెట్టే రక్తం, మేము తప్పు చేయలేదు, భయపడే ప్రసక్తే లేదు, ఎన్ని కేసులు పెట్టిన బీఆర్ఎస్ కార్యకర్తలు నిప్పు కణికల్లా బయటికి వస్తారు" అని తేల్చిచెప్పారు.

జైలుకు వెళ్లి విడుదలైన తర్వాత తొలిసారి నిజామాబాద్ పర్యటనకు ఆదివారం వచ్చిన ఎమ్మెల్సీ కవితకు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. ఇందల్వాయి టోల్ ప్లాజా వద్ద బీఆర్ఎస్ ఎంపీ కేఆర్ సురేష్ రెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బాజీరెడ్డి గోవర్ధన్, ఇతర బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు గజమాలతో స్వాగతం చెప్పారు. అక్కడి నుంచి ర్యాలీగా నిజామాబాద్ పట్టణంలోని సుభాష్ నగర్ కు చేరుకొని తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత ప్రసంగించారు. అనేక ఇబ్బందులు, కష్టాలు ఎదురైనా పిడికిలి ఎత్తి అన్ని ఎదురించి వచ్చానని, తాను నిప్పులాంటి నిజామాబాద్ బిడ్డనని, దేనికీ భయపడనని తేల్చిచెప్పారు. పోరాటం చేసి రాష్ట్రాన్ని తీసుకొచ్చిన వాళ్లం, గట్టిగా నిలబడుతాం, ప్రజల పక్షనా పోరాటం చేస్తామని పేర్కొన్నారు.

**పేరు మర్చిపోయినా కేసులు.**

కేంద్రాన్ని ఎదురించి ప్రశ్నిస్తే బీజేపీ కేసులు పెడుతోందని, ఇక రాష్ట్రంలో అక్రమ కేసులపై గురించి చెప్పనవసరం లేదని కవిత అన్నారు. ముఖ్యమంత్రి పేరు మర్చిపోయినా, రైతులు భూములు ఇవ్వకపోయినా, సోషల్ మీడియాలో ప్రశ్నించినా, ప్రభుత్వాన్ని విమర్శించినా సీఎం రేవంత్ రెడ్డి తప్పుడు కేసులు పెట్టిస్తున్నారని చెప్పారు. బరువు ఎత్తుకొని బాధ్యత భుజాన వేసుకున్న వాళ్లకు ఓపిక ఉండాలని, కానీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎందుకింత భయమని ప్రశ్నించారు. రాష్ట్రంలో పీపుల్స్ ఫ్రెండ్లీ పోలిసింగ్ పోయి... కాంగ్రెస్ ఫ్రెండ్లీ పోలీసింగ్ వచ్చిందని అన్నారు. ప్రజల ఇబ్బందులను పరిష్కరించడానికే అధికారం ఇచ్చారన్న విషయాన్ని బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు మరిచిపోయాయని విమర్శించారు.



**మాది భయపడే రక్తం కాదు, మేము తప్పు చేయలేదు.**
**రానున్నది బీఆర్ఎస్ శకం... స్థానిక ఎన్నికల్లో సత్తా చూటుతాం.**
**ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వ్యాఖ్యలు.**

**హామీల అమలులో ప్రభుత్వం విఫలం.**

హామీల అమలులో రేవంత్ రెడ్డి సర్కార్ విఫలమైందని, గ్రామ గ్రామానా హామీలపై కాంగ్రెస్ నాయకులను నిలదీయాలని ఎమ్మెల్సీ కవిత పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు, మహిళలు, యువత, ఉద్యోగస్తులను, కార్మికులతో పాటు అన్ని వర్గాలను మోసం చేసిందని ధ్వజమెత్తారు. ఊరుకుంటే ప్రభుత్వం కదలదని, కాబట్టి ప్రతీ ఒక్కరు ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని అన్నారు. డిగ్రీ చదువుకున్న ఆడపిల్లలకు స్కూటీల పంపిణీ ఏమైందని నిలదీశారు. మహిళలకు నెలకు రూ. 2500, కళ్యాణ లక్ష్మీ కింద తులం బంగారం ఇవ్వలేదని, మైనారిటీలకు ఇచ్చిన ఒక్క హామీని కూడా కాంగ్రెస్ సర్కార్ అమలు చేయలేదని ఎండగట్టారు. బీరాలు పలికిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటి వరకు పెన్షన్ల మొత్తాన్ని పెంచలేదని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసాపై ప్రభుత్వం మాట్లాడడం లేదని పేర్కొన్నారు.

**చంద్రబాబు శిష్యుడు రేవంత్ రెడ్డి, తెలంగాణ సంస్కృతిపై దాడి.**

సీఎం రేవంత్ రెడ్డి ఏపీ సీఎం చంద్రబాబు శిష్యుడని, అందుకే తెలంగాణ సంప్రదాయాలు, సంస్కృతిపై దాడి చేస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ తల్లి స్థానంలో కాంగ్రెస్ మాతను ఏర్పాటు చేశారని, తెలంగాణ తల్లి నుంచి బతుకమ్మను మాయం చేసి తెలంగాణ ఆడబిడ్డలను రేవంత్ రెడ్డి అవమానించారని అన్నారు. "మన తెలంగాణ తల్లి మనకు కావాలి. తెలంగాణ తల్లి మాదిరా... కాంగ్రెస్ తల్లి మీదిరా. మన పొట్టమీదనే కాదు... మన సంస్కృతిపై కూడా కాంగ్రెస్ ప్రభుత్వం దాడి చేస్తున్నది" అని వ్యాఖ్యానించారు. రాబోయేది గులాబీ జెండా శకమే, అందులో సందేహమే లేదని తేల్చిచెప్పారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎగిరేది గులాబీ జెండానే అని అన్నారు. బీఆర్ఎస్ సత్తాచాటి మళ్లొకసారి నిజామాబాద్ పవర్ ను సీఎం రేవంత్ రెడ్డికి రుచి చూపిద్దామని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ఎంపీ కేఆర్ సురేష్ రెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి, మాజీ మంత్రి , ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు బాజీరెడ్డి గోవర్ధన్, గణేష్ గుప్తా, జిల్లా పరిషత్ చైర్మన్ విఠల్ రావు ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# "నిశిత" రాబోయే తరాలకు కరదీపిక.

మిత్రులు ఆచార్య శంకర్ రాసిన నిశిత సాహిత్య వ్యాసాలు అనే పుస్తకం రాబోయే తరాలకు ఓ కర దీపికగా పనిచేస్తుందనడానికి సందేహం లేదు.

సాహిత్య వ్యాసాలు అనే బదులు పరి శోధక వ్యాసాలు అంటే బాగుండు. మరుగున బడ్డ ప్రాచీన కవులు, రచయితల నుంచి ఆధునిక కవుల రచనలను ఆసాంతం చదివి వాటి గురించి విపులీకరించిన శంకర్ నిజంగా అభినందనీయుడు.

ఆయన రచనా శైలి, పదాల కూర్పు అప్పటి సమకాలీన సంఘటనలను కళ్ళకు కట్టినట్లు రాయడంలో ఆయనకు ఆయనే సాటి.

ఎప్పుడో చిన్నప్పుడు చదువుకున్న అలనాటి మేటి కవుల గురించి మళ్ళీ నిశితలో చదివే భాగ్యం కలిగించారు శంకర్. నేను ప్రాణం పెట్టి చదివిన పుస్తకాల్లో శంకర్ గారి నిశిత ఒకటి. పాండిత్యాన్ని సహజ కవి వాళ్ళ నాయిన వడ్ల వెంకటాచార్యుల నుంచి పునికి పుచ్చుకున్న శంకర్ అదృష్ట వంతుడు. పండిత పుత్ర పరమ చుంట అన్న నానుడిని తిరగరాసి తండ్రి వారసత్వాన్ని కొనసాగిస్తున్నారు.

వెంకటాచార్యుల రచనలను సేకరించి పుస్తక రూపంలోకి తీసుకు రావాలన్న ఆయన తపన చూస్తుంటే ముచ్చటేస్తుంది. పేదరికాన్ని అనుభవిస్తూనే కృషి, పట్టుదలతో చదువే సకల సమస్యలకు పరిష్కారమని భావించి ఉన్నత చదువులు చదివి ఆయన కలలను సాకారం చేసుకున్నారు.

జిల్లా కవులు, రచయితలు, సాహిత్యం మీద పీహెచ్ డీ చేసేప్పుడు పడ్డ కష్టాలను వ్యక్తీకరించిన తీరు నన్ను కంట తడి పెట్టించింది. నిశితను కూడా పరిశోధనాత్మకంగా ప్రజెంట్ చేశారు.

ఒక్కరా, ఇద్దరా 15మంది మేటి కవులు, రచయితల రచనలు అధ్యయనం చేసి వాటిలోని సారాంశాన్ని వ్యాసాల రూపంలో రాయడమంటే సాహసమని చెప్పొచ్చు. మిత్రుడు శంకర్ నుంచి సమాజానికి ఉపయోగపడే రచనలు మరిన్ని రావాలని ఆకాంక్షిస్తూ....

- శ్రీరామ్, జర్నలిస్ట్, కామారెడ్డి.




# మందుబాబులకు డిసెంబర్ 31 గిఫ్ట్..

మందుబాబులకు రేవంత్ సర్కార్ డిసెంబర్ 31 గిఫ్ట్ ప్రకటించింది. వెన్స్‌లను 12 గంటల వరకు.., బార్లు, రెస్టారెంట్లను అర్ధరాత్రి 1 గంట వరకూ తెరచి ఉంచేందుకు అనుమతిచ్చింది. రాష్ట్రవ్యాప్తంగా జరిగే ఈవెంట్లను రాత్రి 1 గంట వకూ జరుపుకోవచ్చునని ప్రభుత్వం తెలిపింది. ఈ మేరకు జీవో జారీ చేసింది.

డిసెంబర్ 31 వస్తే చాలు మందు బాబులకు ఎక్కడ లేని ఉత్సాహం వస్తోంది. ఆ రోజు మద్యాన్ని మంచి నీళ్లలా తాగేస్తారు. గడిచిన ఏడాదిని గుర్తు చేసుకుంటూ పీకలదాకా తాగేస్తారు. ఈ ఏడాది డిసెంబర్ 31కు కూడూ రెడీ అయిపోయారు. ఈ నేపథ్యంలో మందు బాబులకు రేవంత్ సర్కార్ తీపి కబురు చెప్పింది. ఈ నెల 31న వైన్ షాపులు. బార్లు, రెస్టారెంట్లు అదనపు గంటలు తెరిచి ఉంచనున్నారు. వైన్ షాపులు అర్ధరాత్రి 12 గంటల వరకు.., బార్లు, రెస్టారెంట్లు, ఈవెంట్ల పర్మిషన్లను ఒంటి గంట వరకు పొడిగించింది. ఈ మేరకు అధికారిక ఉత్తర్వులి చ్చింది. ఈ వేడుకల్లో డ్రగ్స్ వినియోగించ ్కుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను సర్కార్ ఆదేశించింది. ముఖ్యంగా గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని ఈవెంట్లు, పార్టీలపై ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించింది.

న్యూఇయర్‌కు పోలీసుల ఆంక్షలు

ఇక న్యూఇయర్ వేళ పోలీసులు ఆంక్షలు విధించారు. హైదరాబాద్‌లోని 3 కమిషనరేట్లు పరిధిలో ఈ న్యూ ఇయర్ వేడుకలపై కఠిన ఆంక్షలు అమలు



చేయనున్నారు. న్యూ ఇయర్ ఈవెంట్లు నిర్వహిస్తున్నవారు కచ్చితంగా అనుమతి ముందుగానే తీసుకోవాల్సి ఉంటుందన్నారు. ముఖ్యంగా పార్టీలు, పబ్బుల్లో మైనర్లకు ఎంట్రీ ఉండకూడదన్నారు. డిసెంబర్ 31వ తేదీ ఔట్‌డోర్‌లో రాత్రి 10 దాటిన తర్వాత లౌడ్ స్పీకర్లు బంద్ చేయాలని పోలీసులు ఆదేశించారు. పార్టీలు నిర్వహించేట ప్పుడు 45 డెసిబుల్స్‌కు మించకుండా జాగ్రత్త లు తీసుకోవాలన్నారు. ఇండోర్ మ్యూజికల్ ఈవెంట్స్ నిర్వహించేవారు ఈ నిబంధనలు కచ్చితంగా గుర్తుపెట్టుకోవాలని సూచించారు. బహిరంగ ప్రదేశాల్లో అసభ్యకర డ్యాన్సులు కూడా నిషిద్ధమని... డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడి తే భారీగా జరిమానా విధిస్తామని చెప్పారు. రూ. 10 వేలు ఫైన్ విధించడంతో పాటు ఆరు నెలలపాటు జైలు శిక్ష కూడా ఉంటుందని హెచ్చరించారు.

వేగుచుక్క

# మరణాంతరం కూడా "గొర్రెపాటి" ఆదర్శం.







**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, డిసెంబర్ 29:**

మానవ హక్కుల నేత గొర్రెపాటి మాధవ రావు మరణాంతరం కూడా ఆదర్శంగా నిలిచాడని, జీవితకాలం ప్రజల హక్కుల కోసం ఉద్యమించడం తో పాటు మరణాంతరం తన పార్జీవ దేహాన్ని వైద్య విద్యార్థుల పరిశోధనకు ఉపయోగపడటం అందుకు నిదర్శనమని సీపీఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ, రాష్ట్ర కార్యదర్శి పోటు సూర్యం అన్నారు. ఆదివారం నగరంలోని కోటగల్లి నుండి జిల్లా మెడికల్ కళాశాల వరకు గొర్రెపాటి మాధవ రావు అంతిమ యాత్ర నిర్వహించి, ఆయన కోరిక మేరకు పార్థివ దేహాన్ని వైద్య కళాశాల అధికారులకు అప్పగించారు. అంతకుముందు కోటగల్లి లోని నీలం రామచంద్రయ్య భవన్ వద్ద న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య అధ్యక్షతన సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సూర్యం తో పాటు పలువురు వక్తలు మాట్లాడుతూ, ఆయన జీవితం అంతా అణచివేయబడుతున్న వారి గొంతుకై నిలిచాడని అన్నారు. అణచివేతకు వ్యతిరేకంగా న్యాయవ్యవస్థలోను, సామాజిక వ్యవస్థలోనూ పోరాటం చేశారని కొనియాడారు. హక్కులు హరించి వేయబడుతున్నప్పుడు, బలహీనులను అణచివేస్తున్నప్పుడు, రాజ్య హింస పెరుగుతున్నప్పుడు బాధితుల గొంతుకై నిలిచారని, వారి కోసం న్యాయ క్షేత్రం లోనూ, ప్రజాక్షేత్రము లోనూ పోరాటం చేశారని అన్నారు. అపారమైన తన మేధో శక్తిని అసమానతలకు వ్యతిరేకంగా పనిచేయడానికి వాడారని, అన్యాయాలను ప్రశ్నించడానికి ఉపయోగించాడన్నారు. పదునైన మాట, బలమైన రచన రెండు గొర్రెపాటి మాధవరావు గారి సొంతం అన్నారు. ఆ రెండింటిని కేవలం తన కోసం కాకుండా సమాజం కోసం వాడారని కొనియాడారు. అంత గొప్ప మేధాశక్తి కలిగిన వ్యక్తిని కోల్పోవడం ప్రజా ఉద్యమాలకు, హక్కుల ఉద్యమాలకు, పేద , బడుగు బలహీనర్గాలకు తీరనిలోటని అన్నారు. నిజామాబాద్ జిల్లాలో ఒక మేరు నగధీరుడిని కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. తన మరణం లోను ఆదర్శాన్ని చూపుతూ తన భౌతిక కాయాన్ని విద్యార్థుల పరిశోధనార్థం మెడికల్ కళాశాలకు అప్పగించాలని ఆయన కుటుంబ సభ్యులకు కోరడం చాలా గొప్ప ఆదర్శమని అన్నారు. గతంలోనూ నిజామాబాద్ జిల్లాలో అనేకమంది ఉద్యమ నాయకుల వారి కుటుంబ సభ్యుల భౌతిక కాయాలను మెడికల్ కళాశాలకు అప్పగించేలా కృషి చేసిన వ్యక్తి గొర్రెపాటి మాధవరావు అని అన్నారు. తన భౌతిక కాయాన్ని కూడా అలాగే అప్పగించాలని కుటుంబానికి ముందే చెప్పడం ఆయన ఆదర్శానికి నిదర్శనం అన్నారు. బ్రతికున్నప్పుడే కాదు మరణం లోను ఇంతటి ఆదర్శం చూపడం చాలా గొప్ప విషయం అన్నారు. నిన్న ఆయన నేత్రాలను లయన్స్ క్లబ్ వారికి అందజేశారు.

**అనాటమీ డిపార్ట్ మెంట్ ప్రొఫెసర్ సుమలత మాట్లాడుతూ, ఇంత మంది ప్రజలు వచ్చరంటేనే ఆయన ఎంత గొప్ప వ్యక్తో అర్థం అవుతుందన్నారు.**

అనంతరం కుటుంబ సభ్యులు మాధవ రావు సహచరిని మీనా సహాని, కూతురు మధుమిత మరియు వారి అన్నదమ్ములు జగన్ మోహన్, లీల ప్రసాద్ , శరత్ చంద్ర, రామకృష్ణ , యోగ నంద్, లు మరియు న్యూడెమోక్రసీ రాష్ట్ర, జిల్లా నాయకులు, మానవ హక్కుల వేదిక నాయకుల ఆధ్వర్యంలో భౌతిక కాయాన్ని అప్పగించారు. ఈ కార్యక్రమంలో న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ సభ్యులు వేములపల్లి వెంకట్రామయ్య, మాజీ ఎంఎల్ఏ మండవ వెంకటేశ్వరరావు, హెచ్ఆర్ఎఫ్ ఉమ్మడి తెలుగు రాష్ట్రాల సమన్వయ కమిటీ సభ్యులు వి ఎస్ కృష్ణ, రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు భుజంగ రావు, తిరుపతయ్య, న్యూడెమోక్రసీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రతినిధి పి ప్రసాద్, సాధినేని వెంకటేశ్వర్లు, పిఓడబ్ల్యూ జాతీయ నాయకులు ఝాన్సీ, సంధ్య, ఉన్నత విద్యా మండలి మాజీ చైర్మన్ రిక్క లింబాద్రి, మాజీ రిజిస్ట్రార్ వినాయక్ రెడ్డి, ప్రో వినయ్ బాబు, తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు రాజేందర్ రెడ్డి, టిపిటిఎఫ్ మాజీ నాయకులు హన్మండ్లు ప్రసంగించారు. న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య, వామపక్ష పార్టీల నాయకులు ప్రభాకర్, రమేష్ బాబు, వెల్పూర్ భూమయ్య, పరుచూరి శ్రీధర్, గంగులు,

సరిత, వనమాల కృష్ణ తో పాటు నాయకులు, కార్యకర్తలు, న్యాయవాదులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**సీపీఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ, రాష్ట్ర కార్యదర్శి పోటు సూర్యం.**

**జిల్లా కేంద్రంలో హక్కుల నేత మాధవరావు అంతిమ యాత్ర.**

**మెడికల్ కళాశాలకు పార్థివ దేహం అప్పగింత.**

# కొత్త పన్ను విధానంలోనూ టాక్స్ తగ్గింపులు



పన్ను చెల్లింపుదారులు ఐటీ రిటర్న్లు దాఖలు చేసే ముందు అన్ని విషయాలు తెలుసుకోవాలి. ఈ ఆర్థిక సంవత్సరం ముగిసిన తర్వాత ఐటీఆర్ ఫైల్ చేయాల్సి ఉంటుంది. అందుకోసం పన్ను తగ్గింపులు, మినహాయింపులు పొందొచ్చు. పాత పన్ను విధానంలో పన్ను తగ్గించుకునేందుకు ఎక్కువ వెసులుబాటు ఉండగా.. కొత్త పన్ను విధానంలో కూడా కొన్ని మినహాయింపులు పొందొచ్చు. అవేంటో తెలుసుకుందాం.

టాక్స్‌పేయర్లకు ప్రస్తుతం రెండు పన్ను విధానాలు అందుబాటులో ఉన్నాయి. పాత పన్ను విధానంలో మాత్రం పెద్దగా మార్పులు చేయట్లేదు. గత రెండు సార్లు బడ్జెట్ సందర్భంగా.. కొత్త పన్ను విధానంలోనే కీలక మార్పులు చేసింది. కేంద్ర బడ్జెట్ - 2023 సమయంలోనే డిఫాల్ట్‌గా కొత్త పన్ను విధానం ఉంటుందని కేంద్రం స్పష్టం చేసింది. కావాలనుకుంటే.. పాత పన్ను విధానంలోకి కూడా మారేందుకు వెసులుబాటు ఉంటుంది. అయితే.. ఐటీ రిటర్న్లు డెడ్‌లైన్ ముగిసిన తర్వాత.. బిలేటెడ్ రిటర్న్లు సమయంలో మాత్రం కొత్త పన్ను విధానంలో ఐటీ రిటర్న్లు దాఖలు చేయాల్సి ఉంటుంది. కొత్త పన్ను విధానంలో ప్రాథమిక పన్ను మినహాయింపు పరిమితి సహా ఇతర రాయితీల్ని పెంచడంతో పన్ను చెల్లింపుదారులకు మరింత ఆకర్షణీయంగా దీనిని మార్చింది. పాత పన్ను విధానంలోనే ఎక్కువగా టాక్స్ బెనిఫిట్స్ ఉండగా.. కొత్త పన్ను విధానంలోనూ కొన్ని మినహాయింపుల్ని క్లెయిమ్ చేసుకునేందుకు వీలుంది. అవేంటో ఇప్పుడు మనం చూద్దాం.అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభుత్వ పథకాలైనటువంటి పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్, ఈఎల్ఎస్ఎస్, కిసాన్ వికాస్ పత్ర, నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్ వంటి వాటిల్లో పన్ను తగ్గించుకునేందుకు కొత్త పన్ను విధానంలో ఛాన్స్ లేదు. అయితే ఇక్కడ బెనిఫిట్స్ మాత్రం పొందొచ్చు.

స్టాండర్డ్ డిడక్షన్ జీతం ద్వారా ఆదాయం అందుకుంటున్న ఉద్యోగులు, పెన్షనర్లు.. కొత్త పన్ను విధానంలో రూ. 75 వేల వరకు ప్రామాణిక తగ్గింపు పొందొచ్చు. నేరుగా ఈ మినహాయింపును క్లెయిమ్ చేసుకోవచ్చు. ఈ ప్రామాణిక తగ్గింపును ఆటోమేటిక్‌గా పరిగణనలోకి తీసుకుంటాయి. దీని కోసం ప్రత్యేకంగా దరఖాస్తు చేసుకోవాల్సిన పని లేదు.ఉద్యోగులు.. నేషనల్ పెన్షన్ స్కీమ్ అకౌంట్‌కు.. సంస్థ యజమాని అందించే సహకారంపై కొత్త పన్ను విధానంలో మినహాయింపు పొందొచ్చు. ఈ మినహాయింపు సెక్షన్ 80 (2) కిందికి వస్తుంది. ప్రైవేట్ రంగ ఉద్యోగులు.. అతను లేదా ఆమె జీతంలో (బేసిక్ పే ప్లస్ డీఏ) గరిష్టంగా 10 శాతానికి సమానమైన మొత్తం క్లెయిమ్ చేసుకోవచ్చు. సాధారణంగా కాంట్రిబ్యూషన్లపై సెక్షన్ 80 కింద రూ. 1.50 లక్షలు, సెక్షన్ 80 (1) కింద రూ. 50 వేల వరకు మినహాయింపు లభిస్తుంది. ఇది కొత్త పన్ను విధానానికి అందుబాటులో లేవు.

అగ్నివీర్ అగ్నిపథ్ స్కీమ్ 2022 కింద నమోదు చేసుకున్న వ్యక్తులు.. అగ్నివీర్ కార్పస్ ఫండ్‌లో జమ చేసిన మొత్తంపై సెక్షన్ 10 కింద పన్ను మినహాయింపు ఉంటుంది. ఇందుకోసం సెక్షన్ 80 ప్రతిపాదించారు. ఆదాయపు పన్ను శాఖ ప్రకారం.. అగ్నివీర్ కార్పస్ ఫండ్‌కు చేసిన విరాళాలకు సమానంగా తగ్గింపు పొందొచ్చు. ఇది పాత, కొత్త పన్ను విధానాల్లో అందుబాటులో ఉంటుంది. వ్యాపార సంస్థలు.. బోర్డులోకి కొత్త ఉద్యోగుల్ని తీసుకున్నప్పుడు.. పన్ను తగ్గింపులకు ఆదాయపు పన్ను చట్టం సెక్షన్ అనుమతిస్తుంది.

సీనియర్ సిటిజెన్స్- పాత పన్ను విధానంలో సీనియర్ సిటిజెన్స్‌కు కనీస ఆదాయ మినహాయింపు పరిమితి రూ. 3 లక్షలు కాగా.. సూపర్ సీనియర్ సిటిజెన్స్‌కు రూ. 5 లక్షలు పరిమితిగా ఉంది. ఇక కొత్త పన్ను విధానంలో ఇది రూ. 7 లక్షలుగా ఉంది.

# ఆన్‌లైన్ మోసంతో ఒకరు.. అవమానభయంతో మరొకరు

**సిద్దిపేట, సిద్దిపేటటౌన్, నర్సాపూర్, కొల్చారం, వేగుచుక్క న్యూస్,**



బాలకృష్ణ సాయికుమార్

ఉమ్మడి మెదక్ జిల్లాలో రెండు వేర్వేరు ఘటనల్లో ఇద్దరు హెడ్‌కానిస్టేబుళ్లు ఆత్మహత్య చేసుకోవడం వారి కుటుంబాల్లో విషాదం నింపింది. ఆన్‌లైన్ మోసంలో రూ. 25 లక్షలు నష్టపోయిన ఒక హెచ్‌సీ.. భార్య, ఇద్దరు పిల్లలకు విషం తాగించి తానూ తాగారు. అయినా మరణించకపోవడంతో ఆయన ఉరి వేసుకుని ఉసురు తీసుకున్నారు. భార్యాపిల్లలను స్థానికులు ఆసుపత్రిలో చేర్చారు. మరో ఘటనలో వివాహేతర సంబంధమన్న నిందారోపణతో ఒక హెచ్‌సీ స్టేషన్ ఆవరణలోనే చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు.

రూ. 25 లక్షలు పోగొట్టుకుని..

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం లింగన్నపేటకు చెందిన బండారి బాలకృష్ణ (34) అదే జిల్లాలోని టీజీఎస్‌పీ 17వ బెటాలియన్‌లో హెడ్‌కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నారు. భార్య మానస, 11 ఏళ్లలోపు ఇద్దరు కుమారులు యశ్వంత్, ఆశ్రిత్‌లతో కలిసి సిద్దిపేటలో నివసిస్తున్నారు. శనివారం సాయంత్రం విధులు ముగించుకొని ఇంటికొచ్చిన ఆయన ఆందోళనగా కనిపించగా భార్య ఆరా తీశారు. అధిక లాభాల ఆశతో బాలకృష్ణ 15 రోజుల కిందట అప్పులు చేసి.. మహారాష్ట్రకు చెందిన గుర్తుతెలియని ఓ కంపెనీలో విడతలవారీగా రూ. 25 లక్షలు పెట్టుబడిగా పెట్టాడు. తరువాత కంపెనీ నుంచి స్పందన లేకపోవడంతో మోసపోయినట్లు గ్రహించిన బాలకృష్ణ ఆందోళనకు గురయ్యాడు. అప్పులు తీర్చే మార్గం లేదని, అందరం కలిసి చనిపోదామని భార్యను ఒప్పించాడు. శనివారం రాత్రి టీలో ఎలుకల మందు కలిపి పిల్లలకు తాగించి తామూ తాగారు. అందరూ అపస్మారకస్థితిలోకి వెళ్లిపోయారు. ఆదివారం తెల్లవారుజామున 4 గంటలకు స్పృహలోకి వచ్చిన బాలకృష్ణ.. భార్యాపిల్లలు ప్రాణాలతో ఉండడాన్ని గమనించారు. మరో గదిలోకి వెళ్లి గడియ పెట్టుకొని ఫ్యాన్‌కు ఉరి వేసుకున్నారు. కొద్దిసేపటికి మెలకువ వచ్చిన భార్య.. సమీపంలోని బంధువులకు ఫోన్ చేయగా.. వారొచ్చి అందరినీ సిద్దిపేట సర్వజన ఆసుపత్రికి తరలించారు. బాలకృష్ణ అప్పటికే మృతిచెందగా.. మానస, పిల్లలను హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. మానస ఫిర్యాదుపై కేసు నమోదు చేశామని.. జరిగిన మోసంపై దర్యాప్తు చేస్తామని వన్‌టౌన్ సీఐ వాసుదేవరావు తెలిపారు.

**ప్రాణం తీసిన పరిచయం**

కొల్చారం పోలీస్‌స్టేషన్‌లో హెడ్‌కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న కాటూరి సాయికుమార్ (55) స్టేషన్ ఆవరణలోనే ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. ఆయన భార్య శైలజ ఫిర్యాదు మేరకు.. ఎస్సై మహ్మద్ గౌస్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. నర్సాపూర్‌లో నివసిస్తున్న సాయికుమార్‌కు అదే పట్టణంలోని దివ్య అనే మహిళతో పరిచయం ఏర్పడటంతో ఇద్దరూ తరచూ ఫోన్లో మాట్లాడుకునేవారు. దీన్ని ఆసరాగా చేసుకుని.. ఆమెతో పాటు భర్త శివకుమార్, అల్లుడు కిరణ్‌కుమార్‌లు.. సాయికుమార్‌ను వేధించసాగారు. అడిగినంత డబ్బులివ్వాలని, లేదంటే చంపేస్తామంటూ బెదిరించారు. దివ్యను సాయికుమార్ వేధిస్తున్నాడంటూ ఇటీవల ఎస్పీకి ఫిర్యాదు కూడా చేశారు. ఈ నేపథ్యంలోనే విషయం తీవ్రంగా మారితే.. పరువు పోతుందని సాయికుమార్ ఆందోళన చెందారు. శనివారం రాత్రి విధులు నిర్వహించిన ఆయన ఆదివారం ఉదయం నడకకు వెళ్లి.. టీ తాగి స్టేషన్‌కు వచ్చారు. కుటుంబ సభ్యులకు ఫోన్‌లో సమాచారం ఇచ్చి,

స్టేషన్ ఆవరణలో వెనకవైపు ఖాళీగా ఉన్న క్వార్టర్ వద్ద చెట్టుకు ఉరి వేసుకుని ప్రాణాలు తీసుకున్నారు. కుటుంబ సభ్యులిచ్చిన సమాచారంతో పోలీసులు ఆయన కోసం గాలించారు. క్వార్టర్ వెనుక ఉన్న రోడ్డులో వెళ్తున్న స్థానికులు చెట్టుకు వేలాడుతున్న సాయికుమార్ మృతదేహాన్ని చూసి పోలీసులకు చెప్పారు. ఆయన భార్య శైలజ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్సై తెలిపారు. ఏపీలోని బాపట్ల జిల్లా రేపల్లె ప్రాంతానికి చెందిన సాయికుమార్ కుటుంబం దశాబ్దాల కిందటే నర్సాపూర్‌లో స్థిరపడింది. 1992 బ్యాచ్‌కు చెందిన సాయికుమార్ ఏడాది కిందట కౌడిపల్లి పోలీస్‌స్టేషన్ నుంచి ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఈయనకు భార్యతో పాటు పెళ్లయిన ఇద్దరు కుమార్తెలున్నారు. 3 రోజుల కిందట కామారెడ్డి జిల్లాలో మృతిచెందిన ఎస్సై సాయికుమార్‌ది కూడా కొల్చారం గ్రామం కావడం, ఇదే ఊరిలో మరో పోలీసు ఆత్మహత్య చేసుకోవడం చర్చనీయాంశమవుతోంది.

# మళ్లీ షాకిస్తున్న బంగారం ధరలు..

భారతీయులకు బంగారం అంటే ఎంత ఇష్టమో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ముఖ్యంగా భారతీయ మహిళలు.. పెళ్లిళ్లు, పండగలు, ఇతర వేడుకల సమయాల్లో బంగారు ఆభరణాలు కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపిస్తుంటారు. ఈ క్రమంలో డిమాండ్ కూడా ఉంటుంది. అయితే బంగారం ధరలే తరచుగా మారుతుంటాయి. ఇది అంతర్జాతీయ విపణికి అనుగుణంగా ట్రేడవుతుంటుందని చెప్పొచ్చు. అక్కడ పెరిగితే ఇక్కడా పెరుగుతుంది. అక్కడ తగ్గితే ఇక్కడా తగ్గుతుంది. అంతర్జాతీయ మార్కెట్లో, అదే విధంగా బంగారం, వెండి రేట్లు ఇప్పుడు తీవ్ర హెచ్చుతగ్గులకు లోనవుతున్నాయి. ఇటీవల యూఎస్ ఫెడరల్ రిజర్వ్ వరుసగా మూడో సారి వడ్డీ రేట్లను తగ్గించినప్పటి నుంచి.. గోల్డ్ రేట్లు అంతలా తగ్గట్లేదు. ఈ క్రమంలోనే ఇప్పుడు వరుసగా 3 రోజుల్లో స్వల్పంగా పెరుగుకుంటూ వచ్చాయి.ప్రస్తుతం హైదరాబాద్ నగరంలో చూస్తే పసిడి ధర ఒక్కరోజు రూ. 250 పెరిగి 22 క్యారెట్లపై తులం రూ. 71,500 వద్ద కొనసాగుతోంది. అంతకుముందు కూడా వరుసగా రెండు రోజుల్లో రూ. 250, రూ. 100 చొప్పున పెరిగింది. ఇక 24 క్యారెట్ల బంగారం ధర విషయానికి వస్తే.. రూ. 270 పెరగడంతో ప్రస్తుతం 10 గ్రాములకు రూ. 78 వేలు పలుకుతోంది. ఇక్కడ దీనికి ముందు రెండు రోజులు రూ. 280, రూ. 100 చొప్పున పెరిగాయి. ఇదే సమయంలో దేశ రాజధాని ఢిల్లీ నగరంలో కూడా గోల్డ్ రేట్లు పెరిగాయి. ఒక్కరోజే రూ. 250 పెరగడంతో ప్రస్తుతం 22 క్యారెట్ల పసిడి ధర తులం రూ. 71,650 కి చేరింది. 24 క్యారెట్ల పుత్తడి ధర 10 గ్రాములు రూ. 78,150 వద్ద ఉంది.




# ఇన్వెస్టర్లను ముంచేసిన 4 టాటా స్టాక్స్..

భారతదేశంలో మార్కెట్ విలువ పరంగా అతిపెద్ద సంస్థల్లో టాటా గ్రూప్ ముందువరుసలో ఉంటుంది. టాటా గ్రూప్ కింద దజనుకుపైగా కంపెనీలు స్టాక్ మార్కెట్లో లిస్టయి ఉన్నాయి. ఆ తర్వాత రిలయన్స్ ఇండస్ట్రీస్, అదానీ గ్రూప్ వంటివి ఉంటాయని చెప్పొచ్చు. అయితే.. కొన్నేళ్లుగా మల్టీబ్యాగర్ రిటర్న్లు అందిస్తున్న టాటా గ్రూప్ స్టాక్స్.. ఈ ఏడాదిలో అంతలా రాణించలేదు. పైగా 4 స్టాక్స్ ఇన్వెస్టర్లకు నష్టాల్ని మిగిల్చాయి.

టాటా గ్రూప్ స్టాక్స్.. కొన్నాళ్లుగా ఇన్వెస్టర్లకు మల్టీబ్యాగర్ రిటర్న్లు అందించాయి. టాటా గ్రూప్ మార్కెట్ విలువ రూ. 34 లక్షల కోట్లకుపైగా ఉంది. భారత్‌లో మార్కెట్ క్యాపిటలైజేషన్ పరంగా అతిపెద్ద సంస్థ ఇదే. కంపెనీల పరంగా చూస్తే రిలయన్స్ ఇండస్ట్రీస్ అగ్రస్థానంలో ఉంది. టాటా గ్రూపులో చాలా కంపెనీలు ఇటీవలి కాలంలోనే ఎక్కువగా రాణించాయని చెప్పొచ్చు. అయితే 2024లో మళ్లీ కొన్ని స్టాక్స్ నష్టాల్నే అందించాయి. టాటా గ్రూప్ నుంచి 4 స్టాక్స్..2024లో కనీసం 15 శాతం నష్టపోయాయి. అత్యధికంగా నష్టపోయిన స్టాక్, ఇన్వెస్టర్లకు నష్టాల్ని మిగిల్చిన స్టాక్ టాటా టెక్నాలజీస్. తర్వాత ఇదే లిస్టులో టాటా కన్జూమర్ ప్రొడక్ట్స్, టాటా ఎల్క్సీ, టాటా టెలీసర్వీసెస్ (మహారాష్ట్ర) వంటివి ఉన్నాయి.టాటా టెక్నాలజీస్ 2023లోనే స్టాక్ మార్కెట్లలో లిస్టయింది. ఇది లిస్టింగ్‌తోనే మల్టీబ్యాగర్ రిటర్న్లు ఇచ్చింది. 140 శాతానికిపైగా ప్రీమియం నమోదు చేయగా.. మళ్లీ అప్పర్ సర్క్యూట్లు కొట్టి లిస్టింగ్ రోజే ఆల్ టైమ్ గరిష్టాల్ని తాకింది. అక్కడి నుంచి మళ్లీ పడిపోతూ వచ్చింది. ఈ క్రమంలోనే 2024లో ఈ స్టాక్ 23 శాతం తగ్గింది. ఈ స్టాక్ గరిష్ట విలువ అయిన రూ. 1217.95 కు 26 శాతం దూరంలో ఉంది. ఈ షేరు ధర ఇప్పుడు రూ. 899.95 గా ఉంది.

టాటా గ్రూప్ నుంచి టాటా టెక్ తర్వాత ఇన్వెస్టర్లకు ఎక్కువ నష్టాల్ని మిగిల్చింది టాటా ఎల్క్సీ. ఇది 2024 సంవత్సరంలో 22 శాతం తగ్గింది. 52 వారాల గరిష్ట ధర నుంచి 24 శాతం దూరంలో ఉంది. ఇది రూ. 6870 గా ఉంది. టాటా కన్జూమర్ ప్రొడక్ట్స్ షేరు ధర కూడా ఈ సంవత్సరంలో 15 శాతం పతనమైంది. ఈ స్టాక్ కూడా 52 వారాల గరిష్ట ధర నుంచి చూస్తే 32 శాతం దూరంలో ఉండటం గమనార్హం. 2014-19 మధ్యలో టాప్ 100 వెల్త్ క్రియేటర్స్ లిస్టులో టాటా కన్జూమర్ కూడా ఉండటం విశేషం.